8న ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్



మాట్లాడుతున్న ఆప్ మైనార్టీ నేత అబ్జల్ సలీం

కవాడిగూడ: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మార్చి 8వ తేదీన ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆప్ మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకుడు అబ్జల్ సలీం తెలిపారు. గురువారం దోమలగూడలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉపవాసం ఉండే ముస్లింలతో పాటు కుల, మతాలకు అతీతంగా ఇఫ్తార్‌లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమ్ మహిళా విభాగం నాయకురాలు యమునా గౌడ్, డాక్టర్స్ విభాగం నాయకురాలు లక్ష్మినాయుడు, మైనార్టీ విభాగం నాయకులు అజీమ్‌బేగ్, షాబాజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి రోటరీ క్లబ్ యువజనోత్సవాలు



మాట్లాడుతున్న టి.విజయకాంత్

కాచిగూడ: వరల్డ్ రోటరాక్ట్ డే సందర్భంగా మార్చి 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రెండు తెలుగు రాష్ట్రాలలో యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఇంద్రజాలికుడు, రోటరీ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ యూత్ చైర్మన్ టి.విజయకాంత్ వెల్లడించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం, గంజాయి, పొగాకు అనేవి యువత ఎక్కువగా వాడుతున్నారని అన్నారు. ఈ మూడు మాదకద్రవ్యాలను వారి నుంచి దూరం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ మేరకు యువతకు వరల్డ్ రోటరాక్ట్ డే సందర్భంగా అవగాహన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 13న నిజాం కాలేజీలో యోగా ట్రెడిషనల్ గేమ్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ భాగ్యనగర్ అధ్యక్షుడు ఆదినారాయణ, జి.సురేందర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, హరికిషన్, టి.కృష్ణమూర్తి, పసుపులేటి గోపాల్, షానిసోలోమన్, తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫ్ డిఫెన్స్‌లో విద్యార్థినులకు శిక్షణ పూర్తి



విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ డా. అచ్యుతాదేవి

కాచిగూడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాలలో సెల్ఫ్ డిఫెన్స్ కోర్సులో శిక్షణ పొందిన విద్యార్థినులకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, అమృతారెడ్డి, డాక్టర్ జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయానికి గోదానం



ఆలయానికి గోదానం చేస్తున్న లింగస్వామి, అనిత దంపతులు

నల్లకుంట: రత్నానగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయానికి చౌటుప్పల్ ప్రాంతానికి చెందిన జక్రీగల లింగస్వామి, అనిత దంపతులు గురువారం గోదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోశాల నిర్వహించడానికి నిర్వహణ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆర్.నర్సింగ్‌రావు, కేపీ మురళీకృష్ణ, పి.ఈశ్వర్, ఎంబీ కిషోర్‌కుమార్, పింజరి నర్సింగ్‌రావు, రాముయాదవ్, పోచాల ప్రసాద్, జి.కృష్ణ, కిషన్‌రావు, గణపతి, సతీష్ చంద్రగౌడ్, పాతకోటి మహేష్, యాదయ్య, కె.శ్రీనివాస్, గణేష్, వినోద్, బి.రఘు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ స్నాచింగ్

బంజారాహిల్స్: నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి నుంచి ఇద్దరు ఆగంతకులు దారికాచి మొబైల్ ఫోన్ లాక్కెళ్లిన ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలివీ... బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-10లోని గౌరీశంకర్‌కాలనీకి చెందిన సాగర్‌కుమార్ చొదరి బుధవారం రాత్రి 11.40 గంటల సమయంలో సర్వీ హోటల్ నుంచి గౌరీశంకర్ కాలనీ వైపు నడుచుకుంటూ వెళ్తున్నాడు. మినర్వా హోటల్ వద్దకు రాగానే ఇద్దరు అగంతకులు యాక్టివా బైక్‌పై వచ్చి సాగర్‌కుమార్‌చొదరి చేతిలో నుంచి మొబైల్ ఫోన్ లాక్కొని పరారయ్యారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

అంబర్‌పేట: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధే ఎజెండాగా పని చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లో రూ.1.75 కోట్ల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు, కమ్యూనిటీహాల్ మరమ్మతు పనులను మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఖైరతాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంభూల ఉషా శ్రీకాంత్‌గౌడ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, శ్రీకాంత్‌గౌడ్, జమీర్, గడ్డం శ్రీధర్‌గౌడ్, కోటం అనిల్‌కుమార్, రావుల సుధాకర్, సీహెచ్ సుధాకర్ పాల్గొన్నారు.



బాగ్‌అంబర్‌పేట అయ్యప్పస్వామి ఆలయ సమీపంలో సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు

కాచిగూడ డివిజన్‌లో రూ.40లక్షలతో అభివృద్ధి పనులు

కాచిగూడ: కాచిగూడ డివిజన్‌లో రూ.40లక్షలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. బర్కత్‌పుర చమన్ రోడ్డులో రూ.21లక్షలతో సీవరేజీ పైపులైన్ పనులు, నారాయణగూడ రెడ్డి బాలికల హాస్టల్ లేన్‌లో రూ.9లక్షలతో సీసీ రోడ్డు పనులు, చెప్పల్‌బజార్‌లో రూ.9లక్షలతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు, రోహిణ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, గరిగంటి శ్రీదేవి రమేష్, పులి జగన్, పార్టీ నేతలు దేవిరెడ్డి విజితారెడ్డి, మహేష్ యాదవ్, తోట జగన్నాథం, రాజ్‌కుమార్ విగ్, సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



బర్కత్‌పురలో సీవరేజీ పనులకు శంకుస్థాపన

నల్లకుంట డివిజన్‌లో రూ.96.50లక్షలతో..

నల్లకుంట: నట్లకుంట డివిజన్‌లో రూ.96.50లక్షలతో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం ప్రారంభించారు. సంజీవ్‌గాంధీ నగర్ బస్తీలో రూ.31 లక్షలతో సామాజిక భవన నిర్మాణం, తిలక్‌నగర్ గాం. దీబొమ్మ లైబ్రరీ వద్ద రూ.29.50లక్షల తో లైబ్రరీ భవనంపైన మరొక అంతస్తు సామాజిక భవన నిర్మాణం పనులను మంత్రి ప్రారంభించారు. అదే విధంగా మయూరి లైన్ స్ట్రీట్ నం.4లో రూ.36లక్షలతో సీసీరోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరిగంటి శ్రీదేవి, రమేష్, సీహెచ్ భగవాన్, రాజ్‌గౌడ్, రవి, హమీద్, భిక్షపతి, బానయ్య, పోచయ్య, భాస్కర్, హరినాథ్‌రెడ్డి, యాదగిరి, అజయ్, శరత్, రోహిత్, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి స్థానిక ప్రజాప్రతినిధులను పిలవరా?

కార్పొరేటర్లు ఉమారాణి, అమృత ● అధికారులపై సూపరింటెండెంట్ ఇంజినీర్‌కు ఫిర్యాదు

కాచిగూడ: బర్కత్‌పుర, నల్లకుంటలో గురువారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారని కార్పొరేటర్ కన్నె ఉమా తెలిపారు. ప్రభుత్వ నిధులతో చేపడతున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధికారులు సికింద్రాబాద్ ఎంపీ, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృతతో పాటు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ప్రారంభోత్సవాలు చేయించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ మల్లారెడ్డికి గురువారం ఆమె ఫిర్యాదు చేశారు. కిందిస్థాయి అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఇది జరిగి ఉంటుందని, మరోసారి ఇలా జరగకుండా చూస్తామని సూపరింటెంటెంట్ ఇంజినీర్ హామీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఈ విషయంలో తమ శాఖ తరఫున స్థానిక ప్రజాప్రతినిధులకు క్షమాపణలు కోరుతున్నట్లు తెలిపారని ఆమె పేర్కొన్నారు.



సూపరింటెండెంట్ ఇంజినీర్‌కు ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్లు ఉమారాణి, అమృత

కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి



బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ధూంధాం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య, ఆళ్ల రామకృష్ణ

కాచిగూడ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించాలని కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురాం డిమాండ్ చేశారు. ఈ మేరకు మార్చి 26న ఢిల్లీలో ధూంధాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఢిల్లీ ధూంధాం పోస్టర్‌ను రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఆళ్ల రామకృష్ణ, డాక్టర్ ఏపూరి సోమన్నతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముంద్రించాలని పార్లమెంట్‌లో మాట్లాడతానని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ, కాటేపాక శంకర్, సీత, రాజీవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

‘పోటీలు’ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీస్తాయి

టీయూఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

చిక్కడపల్లి: ప్రతిభను వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని తెలంగాణ అర్బన్ ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఐడీసీ) చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఇండియన్ బ్రిలియంట్ ఒలింపియాడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి త్యాగరాయ గానసభలో బహుమతుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా విజేతలైన రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, కరస్పాండెంట్‌లకు బహుమతులు ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మల్లం రమేష్, అశోక్‌కుమార్, జెన్నీ, ఘర్షణ శ్రీనివాస్, సత్యనగేష్, కావ్య, వెంకటేశ్వర్లు, నాగసాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రశంస పత్రాలు అందుకున్న వారితో టీయూఐడీసీ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

అగ్రసేన్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభం

కాచిగూడ: హిమాయత్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్రసేన్ బ్యాంక్ 6వ బ్రాంచ్‌ను గురువారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ కేడియా, బోర్డు డైరెక్టర్ల నాయకత్వంలో అగ్రసేన్ బ్యాంక్ వినియోగదారులకు సేవలు అందిస్తోందన్నారు. బ్యాంక్ చైర్మన్ ప్రమోద్‌కుమార్ కేడియా మాట్లాడుతూ.. బ్యాంక్ కొత్త డిపాజిట్ స్కీమ్‌లను కూడా పరిచయం చేసిందన్నారు. ఇందులో 555 రోజుల డిపాజిట్‌తో 9శాతం వడ్డీ (9.5 శాతం సీనియర్ సిటిజన్స్‌కు) ఫ్యూచర్ స్టార్స్ ఆర్డీస్కీమ్, దీర్ఘకాలిక పొదుపు లక్ష్యాలకు మద్దతుగా రూపొందించబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీజీపీ అనిల్‌కుమార్, ఎఫ్టీసీసీఐ అధ్యక్షుడు సురేష్ సింఘాల్, సీనియర్ న్యాయవాదులు ఎం.రాజేందర్‌రెడ్డి, సునిల్, జనరల్ మేనేజర్ సీవీ రావు, తదితరులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న బ్యాంక్ చైర్మన్ ప్రమోద్‌కుమార్ కేడియా

ఉద్యమ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి



జేఏసీ సమావేశంలో అభివాదం చేస్తున్న సుల్తాన్ యాదగిరి తదితరులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, సీనియర్ జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్, జేఏసీ సెక్రటరీ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో ‘ది గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే’ను పురస్కరించుకొని గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వమైనా స్పందించి వారి సమస్యలపై సానుకూలంగా ఉండాలన్నారు. ఉద్యమ సమయంలో లాఠీలు, తూటాలు లెక్కచేయకుండా తమ వార్తల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. గతంలో కేసీఆర్ జర్నలిస్టులకు ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని గుర్తుచేశారు. అందుకే ప్రజలు వారిని తిరస్కరించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలా చేస్తే ప్రజలకు దూరం కావాల్సి వస్తుందన్నారు. కె.రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్ష్మీకాంతం, ప్రసాద్, డోలక్ యాదగిరి, పెద్ద యాదగిరి, అంజలి, జర్నలిస్టులు బి. శ్రీనివాస్, అఖిలేష్, కర్నాకర్, శేఖర్, గణేష్, కిరణ్, సత్యం, విజయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

కాచిగూడ ఇన్‌స్పెక్టర్‌గా జ్యోత్స్న

కాచిగూడ: కాచిగూడ పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా తల్లోజు జ్యోత్స్న నియమితులయ్యారు. ఈమేరకు గురువారం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. కాచిగూడ ప్రస్తుత ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్‌ను మెయిన్ పీసీఆర్‌కు బదిలీ చేశారు. ఇప్పటి వరకు తల్లోజు జ్యోత్స్న సెంట్రల్ జోన్ ఉమెన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా పనిచేశారు.

పార్కుల అభివృద్ధికి త్వరలో నిధులు



అధికారితో మాట్లాడుతున్న కార్పొరేటర్

చిక్కడపల్లి: కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి చొరవతో పార్కుల అభివృద్ధికి త్వరలో నిధులు మంజూరు కానున్నాయని గాంధీనగర్ కార్పొరేటర్ పావని అన్నారు. గురువారం కార్పొరేటర్ కార్యాలయంలో డివిజన్‌లోని జీహెచ్‌ఎంసీ పార్కులను సుందరీకరించి అభివృద్ధి పరిచేందుకు రూపొందించిన ప్రణాళికపై హార్టికల్చర్ మేనేజర్ ఆశీష్‌తో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ.. త్వరలో గాంధీనగర్ డివిజన్‌లోని పార్కులను ఉద్యానవనాలను తలపించే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. అందుకు హార్టికల్చర్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ పార్టీ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

‘వర్గీకరణను అడ్డుకునేందుకు మంద కృష్ణ కుట్ర’

కాచిగూడ: ఎస్సీ వర్గీకరణను ఆపేందుకు మంద కృష్ణ మాదిగ ఎన్నికుట్రలు చేసినా వర్గీకరణకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఎస్సీ వర్గీకరణపై షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికను యథాతథంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టి బిల్లు కూడా అదే విధంగా ఉండేలా చూడాలని సీఎంకు ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలుగా వర్గీకరణ కోసం ఉద్యమాన్ని తానే చేస్తున్నానని చెప్పుకుంటూ రెండో వైపున సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణపైన ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే మంద కృష్ణ తట్టుకోలేక పోతున్నారని ఆరోపించారు. వర్గీకరణ చట్టమైన తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగల కృతజ్ఞతా యాత్ర చేస్తామని తెలిపారు. ఈ యాత్ర 10 రోజుల పాటు 33 జిల్లా కేంద్రాల్లో జరుగనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ యాత్రకు సీఎం రేవంత్‌రెడ్డిని, మంత్రులను, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు.

‘నిషా’చరులకు జైలు శిక్ష

పంజగుట్ట: మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడిపి,ఓ వ్యక్తిని ఢీకొట్టిన వ్యక్తితో పాటు, వెనక కూర్చున్న వ్యక్తికి న్యాయస్థానం 15రోజుల జైలు శిక్ష విధించింది. పంజగుట్ట పోలీసుల సమాచారం మేరకు... ఈ నెల 4వ తేదీన రాత్రి 11:30 గంటల ప్రాంతంలో పంజగుట్ట నిమ్స్ ఆసుపత్రి ముందు లింగయ్య అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఖైరతాబాద్ నుంచి పంజగుట్ట వైపు ద్విచక్ర వాహనంపై వస్తున్న బంజారాహిల్స్ నివాసి లాలు ప్రసాద్(25) ఢీ కొట్టాడు. దీంతో లింగయ్య కిందపడి గాయాలపాలయ్యాడు. వెంటనే అక్కడకు చేరుకున్న పంజగుట్ట పోలీసులు లింగయ్యను ఆసుపత్రికి తరలించి లాలూ ప్రసాద్‌ను,అతని వాహనం వెనక కూర్చున్న సనత్‌నగర్‌కు చెందిన పవన్ కుమార్(25) ఇద్దర్నీ పరిశీలించగా ఇద్దరూ మద్యం మత్తులో ఉన్నారు. వెంటనే అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి 5వ తేదీన మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఇద్దరు నిందితులకు 15 రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలి



గవ్వల భరత్‌కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

కాచిగూడ: తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశానికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై గవ్వల భరత్‌కుమార్‌కు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలన్నారు. రాజ్యాధికార సాధన కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత చేసే వరకు పోరాటం చేయాలన్నారు. బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. డాక్టర్ ఎస్. మారేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, వేముల రామకృష్ణ, రాజేందర్, భూపేష్, మణికంఠ, సతీష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలపై స్పందించాలి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: చేనేత కార్మికుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని అఖిల భారతీయ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మా సత్యనారాయణ, ఎస్.రవికుమార్ కోరారు. గురువారం బాగ్‌లింగంపల్లిలో సంఘం ఆధ్వర్యంలో ‘చేనేత కళా వెలుగులు’శీర్షికన కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా కవులు తమ కవిత్వాలను వినిపించి ఆహూతులను అలరించారు. ఈ సందర్భంగా కళాకారులు, కవులకు కీర్తి పద్మ పురస్కారాలు ప్రదానం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వాలు ఎన్ని మారినా చేనేత కార్మికుల బతుకులు మారడం లేదన్నారు. అనేక ప్రాంతాలలో ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూచిపూడి నాట్యంలో మాస్టర్ డిగ్రీ చేసిన నాట్య గురువు కుమారి బి.వేదశ్రీతో పాటు పలువురికి కీర్తి పద్మ పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జేబీ రాజు, అమృత కుమార్ జైన్, రామకృష్ణ, చంద్రమౌళి, సరోజిని దేవి, భారతి తదితరులు పాల్గొన్నారు.



నాట్య గురువు కుమారి బి.వేదశ్రీకి కీర్తి పద్మ పురస్కారం ప్రదానం చేస్తున్న సంఘం ప్రతినిధులు

ఇంటర్ సెకండియర్ పరీక్షలు షురూ



సెయింట్ పాయిస్ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థులు

ముషీరాబాద్: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. సెయింట్ పాయిస్ జూనియర్ కాలేజీలో 588 విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 9 మంది గైర్హాజరయ్యారు. బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాలేజీలో 487 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 13 మంది గైర్హాజరయ్యారు. చిక్కడపల్లిలోని అరోరా జూనియర్ కాలేజీలో 410 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 7 మంది గైర్హాజయ్యారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకున్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పరీక్ష కేంద్రాలకు రావడంతో పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ముందు జాగ్రత్త చర్యలుగా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు.

డీఎంసీ రామానుజులరెడ్డికి శుభాకాంక్షలు

ముషీరాబాద్: ముషీరాబాద్ సర్కిల్-15 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ (డీఎంసీ)గా రామానుజులరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, కొండపల్లి మాధవ్, శ్యాంసుందర్ చిట్టి తదితరులు పాల్గొన్నారు.



కచ్చా నాలాలో అక్రమంగా ‘డ్రైనేజీ కనెక్షన్’

గుర్తించిన జీహెచ్‌ఎంసీ అధికారులు

ముషీరాబాద్: ముషీరాబాద్ డివిజన్ గంగపుత్ర కాలనీ 44 బస్టాప్ వద్ద అక్రమగా కచ్చా నాలాలో భవన యజమాని డ్రైనేజీ పైపులైన్‌ను కలపడంతో స్థానికులు వ్యతిరేకించారు. గురువారం జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీ పైపులైన్‌ను కచ్చానాలాలో కలపడంతో భవిష్యత్‌లో సమస్యలు ఉత్పన్నమవుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా పైపులైన్ కలిపిన చోటుకు జీహెచ్‌ఎంసీ ఏఈ మురళీ, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ దాసు, సిబ్బంది చేరుకుని కచ్చా నాలా మ్యాన్‌హోల్‌ను తెరిచి చూశారు. స్థానికులు చెప్పిన అక్రమ కనెక్షన్ నిజమేనని గుర్తించి వెంటనే పైపులైన్‌ను తొలగించారు. మట్టితో పైపులైన్‌ను మూసివేశారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ ఏఈ మురళీ మాట్లాడుతూ.. భవన యజమాని కచ్చానాలాల్లో డ్రైనేజీ పైపులైన్ కలిపిన విషయం వాస్తవమని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డ్రైనేజీ పైపులైన్‌ను జలమండలికి సంబంధించిన మ్యాన్‌హోల్‌లో కలపాలని కచ్చానాలాలో కలపడం తప్పు అని తెలిపారు.



గంగపుత్రకాలనీ 44బస్టాప్ వద్ద అక్రమ కనెక్షన్



కచ్చానాలాలో కలిపిన పైపులైన్‌ను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ ఏఈ మురళీ తదితరులు